నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 8 మార్చి 2024 | MAHABUBNAGAR NARAYANPET

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్, మార్చి 7 : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా మూడు నెలలపాటు ఎలక్ట్రికల్ హౌస్‌వైరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు టీఆర్‌జీ అసిస్టెంట్ డైరెక్టర్ నిజలింగప్ప గురువారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి చదివి 18నుంచి 35 ఏండ్లలోపు వారు శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో భోజనంతో పాటు వసతి కల్పిస్తామని, నేషనల్ స్కిల్ సర్టిఫికెట్ కూడా అందించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9440410459 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో మనోబలంతో ప్రతి అవకాశాన్ని విజయవంతంగా మలుచుకొందాం. అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి సాధించాలని కోరుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.
MANJULA FETAL MEDICINE CENTER
-Life is Precious
(మంజుల ఫీటల్ మెడిసిన్ సెంటర్)
-ప్రైవేట్ కమ్యూనిటీ
3వ అంతస్తు, డా. శ్రీనివాస్‌కుమార్ కాంప్లెక్స్, (జిల్లా కాంప్లెక్స్ ఆసుపత్రి), రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్ Lift సౌకర్యం కలదు.
Mobile: 99630 39316, 9966819316, Email: drmanjulafmc@gmail.com
Dr. Manjula
MBBS, DNB(OBG)
Fellowship in Fetal Medicine (Fernandez Hospital)
FMF (UK) ID: 177106
We Care for your unborn Child, the Fetus.
మా వద్ద లభించే సేవలు :-
1) Fetal Viability Scan(Between 6-10 weeks)
2) NT Scan (Between 11-13 weeks)
3) Serum Biochemistry
4) Anomaly Scan (Between 19-23 weeks)
5) Fetal well-being scan with Dopplers (> 24 weeks)
6) Fetal Echocardiography
7) Fetal Neurosonogram
8) 3D/4D imaging
9) Genetic testing
10) Counselling
11) Invasive Procedures
A) Amniocentesis
B) Chorionic Villus Sampling
C) Selective fetal reduction
ముఖ్యగమనిక:- లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఇచ్చట ఎటువంటి లింగ నిర్ధారణ పరీక్షలు జరుపబడవు.

గజవాహనసేవకు భారీగా హాజరైన భక్తులు

హరోహరా..

- నేడు మహాశివరాత్రిపర్వ దినం
- పండుగకు ముస్తాబైన శైవక్షేత్రాలు
- మార్మోగనున్న ఓంకారనాదం
- భక్తులతో కిక్కిరిసిన శ్రీశైల క్షేత్రం
- కాలినడకనచే రుకున్న స్వాములు
- విద్యుద్దీపకాంతుల్లో ఉమ్మడి జిల్లా ప్రధానాలయాలు
- పూజలు,ఉ పవాసదీ క్షలతో ఉప్పొంగనున్నభక్తి భావం

మహా శివరాత్రి పర్వదినానికి వేళైంది. శుక్రవారం పండుగను వైభవంగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ఊరూరా శివ నామస్మరణ మార్మోగనున్నది. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, ఉమామహేశ్వరం, భౌరాపూర్, అలంపూర్, సోమశిలతోపాటు పలు శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. విద్యుద్దీపాల కాంతుల్లో ఆలయాలు మిరిమిట్లుగొల్పుతున్నాయి. ఉపవాస దీక్షలతో శివస్వాములు, భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రికి జాగరణ చేసి భక్తి భావాన్ని చాటనున్నారు.

– నాగర్‌కర్నూల్, మార్చి 7 (నమస్తే తెలంగాణ)

గజవాహనంపై ఊరేగిన మల్లన్న

- శ్రీశైలంలో కనుల పండువగా గ్రామోత్సవం
- భక్తజనసంద్రమైన శ్రీగిరి క్షేత్రం..

శ్రీశైలం, మార్చి 7 : శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. పదకొండు రోజులపాటు నవాహ్నిక దీక్షతో పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఏడోరోజైన గురువారం ఉదయం చండీశ్వరపూజ, మండపారాధన, కలశార్చన, శివపంచాక్షరీ, జపానుష్ఠానాలు, రుద్రపారాయణం, రుద్ర, చండీహోమాలు నిర్వహించారు. సాయంత్రం హోమాల అనంతరం స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన గజ వాహనంపై ఊరేగించారు. అదేవిధంగా గ్రామోత్సవ కార్యక్రమం గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు, అక్కడి నుంచి బయలువీరభద్ర స్వామి వరకు ఆద్యంతం నయనానందకరంగా సాగింది. చెంచు కళాకారుల జానపదాలు, కోలాటాలు, రాజభటుల వేషాలు, జాంజ్ పథక్, గొరవనృత్యం, బుట్టబొమ్మలు, బీరప్పడోలు, నందికోళసేవ, ఢమరుకం, చిడుతలు, శంఖం, చెక్కబొమ్మలు వివిధ రకాల విన్యాసాలతో కొనసాగింది. ఉత్సవాల అనంతరం కాళరాత్రిపూజ మంత్రపుష్పంతో పాటు స్వామి, అమ్మవార్లకు ఆస్థాన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజుతోపాటు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఈఈ రామకృష్ణ, పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు, ఏఈవో హరిదాస్‌తోపాటు పలువురుఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శివ భక్తులకు ఆరాధ్యమైన పండుగ శివరాత్రి. ఏడాదిలో ఎంతో విశిష్టత కలిగిన ఈ రోజున భక్తులు మహా శివుడికి నియమ నిష్టలు, భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. ఇప్పటికే మాలలు ధరించిన శివస్వాములు శివరాత్రి రోజు తమ దీక్షలను విరమించనున్నారు. శివరాత్రి అంటేనే ప్రధానంగా ఉపవాసం, రాత్రి జాగారం.. ఈ రోజంతా భోజనం చేయకుండా.. రాత్రి కూడా నిద్రపోకుండా శివనామ స్మరణతో పూజలు చేయడం విశిష్టం. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు పగటిపూట ఉపవాసం ఉంటూ అలంకార ప్రియుడైన శివుడికి బేలపత్రం, ధాతుర, పాలు, పండ్లు, స్వీట్లు, ఇతర పదార్థాలతో నైవేద్యం అందిస్తారు. ఈ రోజున పవిత్ర స్నానం చేసి, శివపార్వతుల ముందు నెయ్యితో దీపాలను వెలిగించి పూజలు చేయాలి. నిర్జల, ఫలహార, సమాప్త వ్రతాలను పాటిస్తారు. ఉపవాస సమయంలో నీరు, ఆహారం తీసుకోకుండా ఉండడం నిర్జల వ్రతం. ఈ వ్రతాన్ని 8వ తేదీన ఉదయం 12 గంటల నుంచి మార్చి 9న సూర్యోదయం వరకు ఉంటుంది. ఫలహార వ్రతంలో భాగంగా నీళ్లు, చాయ్, కొబ్బరినీళ్లు, కాఫీ, ఫ్రూట్ జ్యూస్, లస్సీ, డ్రైఫ్రూట్స్‌లాంటివి ఉప్పు లేకుండా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక సమాప్తంలో భాగంగా ముఖానా ఖీర్, రైస్ ఖీర్, బెల్లం ఖీర్, సూజీ హల్వాలాంటివి తింటారు. చీకటి, అజ్ఞానాన్ని అధిగమించడాన్ని జాగారం సూచిస్తుంది. ఉపవాస దీక్షతో శరీరం తేలిక పడుతుంది. చంచలత్వం తగ్గి, మనస్సు మరింత ప్రశాంతత పొందుతుంది. కోపం, దురాశ, ఆందోళన, కామం వంటి భావోద్వేగాలను ఈ ఉపవాస దీక్ష నియంత్రిస్తుందని భక్తుల నమ్మకం.

శైవాలయాల్లో ప్రత్యేక పూజలు..

శివరాత్రి పండుగ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం, ఉమామహేశ్వరం, భౌరాపూర్‌తో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేకంగా శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందు కోసం ఆయా ఆలయాలను ముస్తాబు చేశారు. భౌరాపూర్‌లో చెంచులే పూజారులుగా ఉండడం ఈ ఆలయ ప్రత్యేకత. నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రతినిధిగా కల్యాణం నిర్వహించనున్నారు. కాగా, శ్రీశైలానికి కాలినడకన వేలాది మంది భక్తులు శివనామస్మరణ చేసుకుంటూ చేరుకున్నారు. శ్రీశైలంలో శుక్రవారం నిర్వహించే పాగాదర్శనం ఎంతో విశిష్టంగా భావించి భక్తులు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. వారి సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా అన్ని డిపోల నుంచి నడిపిస్తున్నారు. ఇలా ఒక్క రోజు ఉపవాసం, జాగరణ చేసేందుకు భక్తులు సిద్ధమయ్యారు.

నేడు పామాపురంలో కల్యాణం

మదనాపురం, మార్చి 7 : మహాశివరాత్రిని పురస్కరించుకొని మదనాపురం, కొత్తకోట మండలాల్లోని ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. పామాపురం ఆలయంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు శివపార్వతుల కల్యాణం, అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు. అదేవిధంగా కోటి లింగేశ్వర ఆలయంలో పంచామృతాభిషేకాలు, సంకీర్తన ఆలాపన, రాత్రి 7 గంటలకు శివపార్వతుల కల్యాణం, లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకాలు, తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలు చేపట్టనున్నారు.



పామాపురం

విద్యుద్దీపకాంతుల్లో కందూరు ఆలయం

కందూరు ఆలయంలో..

మూసాపేట(అడ్డాకుల), మార్చి 7 : భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ.. స్వయంభూ లింగ రూపంలో వెలిశాడు కందూరు రామలింగేశ్వరుడు. ఇక్కడ వెలిసిన స్వామి వారికి పాణపట్టం లేదు. శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద పూజలు, హోమాలు చేసేందుకు సౌకర్యాలు కల్పించారు. తాగునీటితోపాటు పార్కింగ్ వసతి కల్పించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈవో రామేశ్వరశర్మ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వంద రోజుల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

- ఉద్యోగాలు మావి.. గొప్పలు వాళ్లవి.. • ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 7 : వంద రోజుల్లోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మహబూబ్‌నగర్, హన్వాడ మండలాల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే గ్రామాల్లో కరెంట్ కోతలతోపాటు తాగునీరు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఆరోపించారు. పంటలు ఎండుతున్నా కనీసం బోర్ల ద్వారా నీరు అందించేందుకు కరెంట్ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ లేకుండా ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వంలో నియమించిన పరీక్షలకు ఫలితాలు ప్రకటించి, నియామక పత్రాలు అందించి తామే భర్తీ చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని, వచ్చే ఎన్నికల్లో గెలిపించడం ఖాయమన్నారు. అదేవిధంగా వచ్చే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశాల మేరకు బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌రెడ్డిని ప్రకటించిందని, ఆయన గెలుపునకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, హన్వాడ ఎంపీపీ బాలరాజు, మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, నాయకులు మల్లు నర్సింహారెడ్డి, రమణారెడ్డి, రాఘవేందర్‌గౌడ్, శేఖర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని ఎంపీ మన్నెకు మద్దతిస్తున్న మైనార్టీలు

తమ్ముడికి ఓటేస్తే పెద్దన్నకు వేసినట్టే..

- ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం..
- మైనార్టీ కార్పొరేషన్‌మా జీ చైర్మన్ ఇంతియాజ్‌ఇసాక్

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 7 : పార్లమెంట్ ఎన్నికల్లో తమ్ముడు రేవంత్‌రెడ్డికి ఓటు వేస్తే పెద్దన్న మోదీకి వేసినట్లేనని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం పార్లమెంట్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు తెలుపాలని పిలుపునిచ్చారు. సీఎం ముస్లిం వ్యతిరేకి అని, అందుకే మంత్రి వర్గంలో వారికి చోటివ్వలేదన్నారు. ఇటీవలే మోదీని పెద్దన్నగా పిలవడంతో ముస్లిం వర్గాల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత రావడంతో పాలమూరు సభలో ప్రధాని మోదీని విమర్శించాడన్నారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీఎం అయినప్పటికీ సిద్ధాంతాలు మాత్రం బీజేపీవేనని ఎద్దేవాచేశారు. రేవంత్‌కు సీఎం కుర్చీ పోతుందనే భయం పట్టుకొని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మైనార్టీలు అండగా ఉంటారని, మన్నె శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. ఈనెల 17వ తేదీన జిల్లా కేంద్రంలో పార్లమెంట్‌స్థాయి మైనార్టీల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎండీ సలీం, మోసీన్‌ఖాన్, పొన్నకల్ మహమూద్, అబ్దుల్‌వహాబ్, సుల్తాన్, ఇద్రీస్, అజహర్, అన్వర్‌హుస్సేన్, డానిష్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ మరియు మహా శివరాత్రి శుభాకాంక్షలు ADVT Special
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
మాకు జన్మనిచ్చి, మా ఉన్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న మా తల్లి గారికి
కసిరెడ్డి లలితాచెన్నారెడ్డి సర్పంచ్ గ్రా॥ పెద్ద వార్వాల్
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
అంచలంచెలుగా అభివృద్ధి సాధించాం, మహిళా శక్తిని లోకానికి చాటుదాం. మనోబలం, పట్టుదలతో ప్రతి అవకాశాన్ని విజయవంతంగా మలుచుకొందాం. అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధిని సాధించాలని కోరుతూ... మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి బి. రేవతి PRTU State Associate President
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే జనవం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు
జిల్లా మహిళా సోదరి మణులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
డా॥ సి. మనుప్రియ MBBS., Ladies Specialist & Civil Asst Surgeon
SRI SAI CHANDRA HOSPITAL
Beside Police Station, X Road Jadcherla, Mahabubnagar
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్పూర్తి వొకేషనల్ జూనియర్ కళాశాల
న్యూటౌన్, సెండికేట్ బ్యాంక్ ప్రక్కన, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్, మహబూబ్‌నగర్
కోర్సులు : M.L.T., ANM, MPHW(F) E.T (ఎలక్ట్రికల్)
10వ తరగతి పాసైన SC, ST, BC, మైనార్టీ విద్యార్థులకు ఉచిత మరియు నాణ్యమైన విద్య
జాట్ల సదర్శన్ కుమార్ M.Sc., B.Ed., కరస్పాండెంట్
CELL: 9985934137
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే జనవం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. మహిళా సోదరి మణులకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
JAGRUTHI SCHOOL OF NURSING
ESTD - 2003
RAM REDDY EYE HOSPITAL, Yenugonda, Mahabubnagar
Cell: 9573452888, 9866416632
మహాశివ రాత్రిపర్వదిన శుభాకాంక్షలు
మాంగల్యం విశిష్టత
గోపినాథ్ జువెల్లరి MPDO కాంప్లెక్స్, న్యూ బస్టాండ్, వనపర్తి జిల్లా. సెల్:8466886595
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
Dr. Sreeja Gundla MBBS (Osmania) DGO DNB Obstetrician & Gynaecologist, Fertility Specialist, Laproscopic Surgeon
Dr. Nishanth Kalakonda MBBS, Dch (Ramaiah Hospital Bangalore) DNB (Rainbow Children Hospital Hyderabad) Consultant Pediatrician and Neonatologist
శ్రీ లక్ష్మీచంద్ర హాస్పిటల్
నేతాజీ రోడ్, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన, జడ్చర్ల.
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
Dr. B. VIJAYA LAXMI MBBS., D.G.O Regd. No. 13695
Dr. L. SANKEERTHANA MBBS., D.G.O Regd. No. TSMC/FMR/04202
SUKHADA DEVI NURSING HOME
Chandra Shekar Complex, Stn. Jadcherla, Dist. Mahabubnagar.
Timings : 9:00 am to 8:00 pm
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే జనవం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. మహిళా సోదరి మణులకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
నాగసమాని నాగమ్మ జిల్లా మహిళా అధ్యక్షురాలు, వనపర్తి
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
నాగర్‌కర్నూల్ పట్టణ పరిసర గ్రామాల ప్రజలకు మహిళా సోదరిమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మరియు మహా శివరాత్రి శుభాకాంక్షలు అభినందనలతో...
శ్రీమతి సర్వ చంద్రకళ W/O సర్వ వెంకటేశ్వర శర్మ కుమారు: చి॥ సర్వ రసజ్ఞ నాగర్‌కర్నూల్
రసజ్ఞ క్యాటరింగ్స్ ఎర్రగడ్డ, నాగర్ కర్నూల్ సెల్ నెం. 9505687411
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో మనోబలంతో ప్రతి అవకాశాన్ని విజయవంతంగా మలుచుకొందాం. అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి సాధించాలని కోరుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.
డా॥ టి. దివ్యతేజ MBBS., D.O.M.S. కంటి వ్యాధి శస్త్ర చికిత్స నిపుణులు
త్రినేత్ర హాస్పిటల్
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే జనవం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు
జిల్లా మహిళా సోదరి మణులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మరియు మహా శివరాత్రి శుభాకాంక్షలు
దీపా, HWO ఎస్‌సీ. బాలికల కళాశాల వసతి గృహం కల్వకుర్తి.
SC బాలికల కళాశాల వసతి గృహం-కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా.
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మహిళా సోదరిమణులకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మరియు మహా శివరాత్రి శుభాకాంక్షలు
డా॥ కె. వాణి M.B.B.S., D.G.O Regd. No. 44304 స్త్రీల వైద్య నిపుణురాలు
డా॥ ఉమాకాంత్ M.B.B.S., MS, MRCS Mch. Cancer Spl Regd. No. 13691 కన్సల్టెంట్ జనరల్ సర్జన్
అత్యవసరమైన కేసులు అన్ని వేళల చూడబడును
SRIVANI HOSPITAL
REDEFINING HEALTHCARE WITH COMPASSIONATE CARE
SPECIALITIES AVAILABLE
• Critical & Trauma Care • General Surgery • Onco Surgery • Neuro Surgery • Laproscopic Surgery • Gynaecology & Obstetrics • Infertility • Endoscopy • Knee & Hip Replacement
24 Hours Emergency Services
24x7 ICU & Ventilator Services
Diagnostics & Pharmacy
24x7 Ambulance Services
CONSULTANT DOCTORS AVAILABLE AT OUR HOSPITAL
Dr. Vani Gynaecologist, Laproscopic Surgeon & Infertility Specialist
Dr. Swetha gynecologist and infertility specialist
Dr. Umakanth Goud General & laproscopic surgeon, cancer specialist (oncosurgeon)
Dr. Sivender General Surgeon, Laproscopic Surgeon, Cancer Specialist (Oncosurgeon)
Dr. B. Rajendra Naik Internal Medicine, General Physician
Dr. Goutham Kumar Reddy MS (Ortho)
Dr. Ravuf Vajrala MBBS, DMRD
Dr. Srinivas Chary DMO
Dr. Zainab DMO
Dr. Bharat DMO
Dr. Sindhu DMO
All Major TPA's & Insurances are Accepted
Beside Union Bank of India, Kalwakurthy, Telangana - 509324
+91 9440310637 | +91 9505670332 | (08549) 271155

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం - 2024, మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

ప్రకటన

ముఖ్యకార్యక్రమాలు

08.03.2024 మహాశివరాత్రి	సాయంత్రం: 5.00 గం॥లకు	ప్రభోత్సవం
	రాత్రి: 7.00 గం॥లకు	నంది వాహనసేవ
	రాత్రి: 10.00 గం॥ల నుండి	శ్రీ స్వామి వారికి లింగోద్భవకాల మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ
	రాత్రి: 12.00 గం॥లకు	కల్యాణమహోత్సవం
09.03.2024	సాయంత్రం: 5.00 గం॥లకు	రథోత్సవం
	రాత్రి: 8.00 గం॥లకు	తెప్పోత్సవం
10.03.2024	ఉదయం: 09.00 గం॥లకు	పూర్ణాహుతి, కలశోద్వాసన, అవబృథం, త్రిశూలస్నానం, వసంతోత్సవం
	సాయంత్రం: 6.00 గం॥లకు	సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ
	రాత్రి: 7.30 గం॥లకు	ధ్వజావరోహణ
11.03.2024	రాత్రి: 7.30 గం॥లకు	అశ్వవాహన సేవ
	రాత్రి: 8.00 గం॥లకు	పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ

శ్రీశైల పరోక్ష సేవ

శ్రీశైలానికి స్వయంగా విచ్చేయని భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పరోక్ష సేవలను నిర్వహిస్తోంది, ఆన్‌లైన్ ద్వారా పూజ రుసుము చెల్లించి భక్తులు తమ గోత్రనామాలతో ఆయా పూజాదికాలను జరిపించుకోవచ్చు.

ఉదయాస్తమాన సేవ

ఆలయములో ఒక రోజు జరిపే సేవలన్నింటిలోనూ అనగా ప్రాతకాలములో ఆలయద్వారాలు తెరిచినది మొదలు తిరిగి రాత్రి ఆలయద్వారాలు మూసేంతవరకు, సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు మొత్తం 14 సేవలలో భక్తులు పాల్గొనవచ్చు. సేవా రుసుము : 1,01,116/-

ప్రదోషకాలసేవ

ప్రదోషకాలంలో (సాయంత్రం) ఆలయములో నిర్వహించే మహామంగళహారతి, పంచామృత అభిషేకం, కుంకుమార్చనలను భక్తులు జరిపించుకోవచ్చు. సేవా రుసుము : 25,116/-

ఇతర వివరాలకు సందర్శించండి: www.srisailadevasthanam.org లేదా aptemples.ap.gov.in

శ్రీ స్వామి అమ్మవారి సేవలో

రెడ్డి వారి చక్రపాణి రెడ్డి
అధ్యక్షులు, ధర్మకర్తల మండలి చైర్మెన్

డి. పెద్దిరాజు, ఎం.ఏ.
కార్యనిర్వహణాధికారి